గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా ప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువగా చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

Estd. 1930 (102093) సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ Regd. No. H. 93

ఆరునెలల వరకూ నిల్వవుండే పాలు

లండన్, జూన్ 8

ఎట్టి శీతోష్ణస్థితిలోనైనా సరే ఆరు నెలల వరకూ పాలు నిలవ ఉండే పద్ధతిని లండన్‌లోని డి.ఎస్.ఐ.ఆర్ డయరీ ఇంజినీరు రూపొందించినది. ఈ పద్ధతి రోజూ ఉపయోగము పాలు 2000 గ్యాలన్లు తయారు చేస్తున్నది. 280 ఫారన్‌హీట్ డిగ్రీల వేడిమి పాలను రెండు నిముషాల్లోపు కాచి, త్వరగా చల్లార్చి శుద్ధిచేసిన ప్రత్యేక పాత్రలలో పోసి సీలు చేస్తారు. ఉద్యోగి చుట్టే వరకూ పాత్రల మూత తియ్యకపోతే, ఆరు నెలల తరువాతనైనా అప్పుడే పితికి తెచ్చిన పాలవలె శుభ్రముగా, రుచిగా ఉంటవి.

సంపుటి 9 సంచిక: 149 ** హైదరాబాదు గురువారం 9-6-1966 ** 4 పేజీలు 7 పైసలు

ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగ్రూపుల శిఖపట్లు

నల్లగొండ జిల్లా దేవరకొండలో ఈనెల 5వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బహిరంగ సభలో ప్రసంగించారు.

కేంద్రానికిపంపేందుకు సంజీవరెడ్డి గ్రూపుచే 2వ లిస్టు తయారీ

హైదరాబాదు, జూన్ 8

రాష్ట్ర శాసన మండలికి ఏర్పడిన ఖాళీలకు పోటీ చేయుటకయి కాంగ్రెసు అభ్యర్థులను నిన్న సెలక్టు చేయడంలో రాష్ట్ర కాంగ్రెసులోని ముఖ్యమంత్రి గ్రూపు, శ్రీ సంజీవరెడ్డి గ్రూపు విభేదాలు పూర్తిగా రచ్చకెక్కాయి. నేడు సంజీవరెడ్డి గ్రూపువారు అభ్యర్థుల రెండవ లిస్టును తయారుచేసి కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు పంపుతున్నారు.

సంజీవరెడ్డి గ్రూపు కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు పంపే అభ్యర్థులపేర్లు ప. పీర్ బేగ్, అల్లూరి అన్నపూర్ణమ్మ, పాహ అహమ్మద్ బేగ్, వైజాగ్ ప్రకాశం, ఎం. రామారావు, ఎం. వెంకటరాజు, ఎన్ ఎం. మిలియమ్స్, కె. నరసింహాచార్యులు, నరసింగప్రసాద్ వైశ్యాల్, వెంకటరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీలోని సంజీవరెడ్డి గ్రూపు సభ్యులు ఎన్ రామచంద్రారెడ్డి, ఎస్. సుబ్బారెడ్డి, అహ్మదలీఖాన్. రుక్మిణమ్మ గారలు, వీరు నిన్నటి అభ్యర్థుల ఎంపికకు ఆక్షేపణ తెలుపుతూ మరోలిస్టును కాంగ్రెస్ పెంట్రల్ పార్లమెంటరీ బోర్డుకు పంపుతున్నారు. నిన్నటి ఎన్నికలలో ఒక్క మహమ్మద్ షేర్, అల్లూరి అన్నపూర్ణమ్మ మాత్రమే పరిపక్వంగా సెలక్టు చేయబడినారు మిగతా వారు అంతా, వీరి వీరి, అభ్యర్థులు తిప్పి పంపబడ్డారు. సెలక్టు అయినవారే.

కాంగ్రెసుకు శాసన సభలోగల సభ్యులలో 215ను బట్టి మరియు 8 మంది అభ్యర్థులను పోటీ చేయించవచ్చని ఈ గ్రూపువారు అభిప్రాయపడుతున్నారు. నిన్న ముఖ్యమంత్రి ముఖ్యులు శాసనసభ్యుల 8వ స్థానాన్ని ఖాళీగా ఉంచాలని తమకంటే తమ వారిని ఆ స్థానానికి సెలక్టు చేయదలచినట్లు వారిని రెండవ గ్రూపువారు అంటున్నారు. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీలో సంజీవరెడ్డి ఉన్నందున రాష్ట్ర అధికార ముఖ్యులు సంపిన అభ్యర్థులకు కేంద్ర ఆమోదం లభించకపోవచ్చని అంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘములో ముఖ్యమంత్రి ముఖ్యులు ముఖ్యమంత్రి ఎస్ నిజలింగప్ప అధ్యక్షులు జి. ఎం. రెడ్డి, వి. వి. రావు, కోటరామస్వామి ఈ కమిటీలో సభ్యులగు సంజీవరెడ్డి, పి. వి. రావు ఈ సమావేశాలకు హాజరుకాలేదు.

పంజాబ్ సరిహద్దు కమిషన్ సిఫార్సుల

లేకుంటే హరియానా శాసన సభ్యులు, ఎం.పిల రాజీనామా నిర్ణయం

చండీగఢ్, జూన్ 8

పంజాబ్ సరిహద్దు కమిషన్ సిఫారసుల్ని యథాతథంగా కేంద్రం అమలు పరచని పక్షంలో హరియానా ప్రాంతానికి కేటాయించిన 28 గురు పార్లమెంటు పంజాబ్ శాసనసభ్యులు రాజీనామా ఇవ్వడానికి నిర్ణయించుకున్నారు.

హరియానా శాసనసభ్యులు హోంశాఖ అభిప్రాయ సమ్మేళనములో నేడిక్కడ ఆమోదించబడింది.

పోర్టుఆఫ్ స్పెయిన్‌లో మహమ్మద్‌రఫీ గానకచేతి

వసూలైనమొత్తం భారత సహాయనిధికి సమర్పణ

న్యూఢిల్లీ, జూన్ 8

ప్రఖ్యాతభారతీయప్లేబ్యాక్ గాయకుడు మహమ్మద్‌రఫీ, ఆయన బృందం యిటీవలిలో పోర్టుఆఫ్ స్పెయిన్‌లో కచేరి జరిపి, వసూలైన 6218.50 డాలర్లు భారత సహాయనిధికి గాను అక్కడి భారతహైకమీషనరు శ్రీ మురిలాల్ జనమర్పించారు మహమ్మద్‌రఫీ, ఆయన బృందంయొక్క దేశభక్తిని కొనియాడుతూ, ట్రినిడాడ్ గవర్నరు సూరినేనలో వారి కెంతో అంత వర్తనకు దిగ్విజయమైనందుకు శ్రీ మురిలాల్ వారిని అభినందించారు.

శ్రీ రఫీ బృందం నిన్న ట్రినిడాడ్ మీదుగా స్వదేశానికి బయలుదేరారు

షెడ్యూల్డు జాతుల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

1965-66లో పదకొండు మంది అభ్యర్థుల ఎన్నిక

న్యూఢిల్లీ జూన్ 8

విదేశాలలో ఉన్నత విద్యాధ్యయనం కొనసాగించేందుకు 1965-66వ సంవత్సరానికిగాను స్కాలర్ షిప్పుల నిమిత్తం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు తక్కువ ఆదాయము వర్గాలకు చెందిన 11 మంది విద్యార్థులను కాంక్షాతీతముగా ఎన్నిక చెయ్యడం జరిగింది.

హనుమాన్ శిఖరారోహణ

న్యూఢిల్లీ, జూన్ 8

గర్వాల్ హిమాలయాల ప్రాంతములో నందాదేవి పర్వతశ్రేణులో గల హనుమాన్ శిఖరాన్ని ఒక బృందాయి పర్వతారోహక బృందం అధిరోహించింది.

ఇంతవరకు ఎవరూ ఈ హనుమాన్ శిఖరాన్ని ఎక్కలేదు.

రాజకీయాల నుండి టి. టి. కె. రిటైర్మెంటు

ఈసారి ఎన్నికలలో పార్లమెంటుకు గాని, శాసన సభకు గాని పోటీ చేయరట

కోయంబుత్తూరు, జూన్ 8

వచ్చే జనరల్ ఎన్నికలలో తాను పార్లమెంటుకుగాని, మద్రాసు శాసన సభకుగాని పోటీ చేయలేనని మాజీ కేంద్రార్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు చెప్పారు.

శ్రీ కృష్ణమాచారి పత్రికా సంకలనములో పాల్గొంటూ పర్యటన కొనసాగిస్తున్నాడు.

వచ్చే జనరల్ ఎన్నికల అనంతరం తాను రాజకీయాలనుండి రిటైరవుతానని తాను రాజకీయాలలో సంబంధాలు తోలోయానని శ్రీ టి. టి. కె. అన్నారు.

చండీగఢ్ హరియానాకు రాష్ట్రానికి చెందాలని సిఫార్సు

పంజాబు సరిహద్దు కమిషన్ నివేదికలోంచి: ఫతేసింగ్, తారాసింగ్, హరియానా వర్గాలవారితో ప్రధాని శ్రీమతి ఇందిర చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 8

చండీగఢ్ రాజధాని నగరము, దానిచుట్టూ 10 మైళ్ళ ప్రదేశమూ పూర్తి హిందీ రాష్ట్రమైన హరియానా రాష్ట్రానికి చెందాలని జస్టిస్ కె. సి. షా, ఎం. ఎస్, ఏర్పిన్‌గల పంజాబు సరిహద్దు కమిషను సిఫారసు చేసింది.

కమిషన్‌లోని మూడో సభ్యుడు శ్రీ ఎస్. దత్ ఈ సిఫారసులో ఏకీభవించలేదు చండీగఢ్, చుట్టూగల 10 మైళ్ళ ప్రదేశమూ పంజాబుకు చెందాలని ఆయన అభిప్రాయపడ్డారు పైగా ఉభయ రాష్ట్రాల వాయకుల పరస్పర అంగీకారముతో చండీగఢ్ ఒక ప్రదాని పాటు రెండు రాష్ట్రాలకూ రాజధానిగా ఉండవచ్చునని శ్రీ దత్ సూచించారు.

ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్న పంజాబు సరిహద్దు కమిషను సిఫార్సులు ఈ వేళ అధికార పూర్వకముగా విడుదలయినవి.

సి. ఎం. కాంగ్రెసు, కులు, లాహుల్, స్పితి మరియాన్ని ప్రదేశాలు అంబాలా జిల్లాలోని కాంగ్రెస్ పరిశీలు హిమాచల ప్రదేశ్‌లో విలీనం కావాలని పంజాబు సరిహద్దు కమిషన్ సిఫార్సు చేసింది.

నేడు పంజాబు సరిహద్దు కమిషన్ సిఫారసుల్ని గురించి తర్కించడానికి అకాలీ వాయకుడు సంత్ ఫతేసింగ్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలిశారు. పంజాబు సరిహద్దు కమిషన్ సిఫార్సుల విషయములో ఒక అంగీకార యోగ్యమైన పరిష్కారము లభించవలసి వుందని సిఖ్ వర్గము ఫతేసింగ్ విజ్ఞప్తి చేసారు. హరియానా రాష్ట్రానికి రోహతక్‌ను రాజధాని కావించుటలోచ్చునని అయన సూచించారు మరికొన్ని ఇతర సిఫార్సులపై కూడా ఫతేసింగ్‌వర్గమువారు తమ అభిప్రాయాలు వెల్లడించారు.

సంత్ ఫతేసింగు నేడు హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాను కూడా కలిశారు.

నేడు మూడు ప్రతినిధి వర్గాలూ ప్రధానిని కూడా కలిసి తమ వినతిపత్రాలు ముందుచివచ్చుడు అంగీకారము గల పరిష్కారమార్గమైనా కలుపుకోవలసిందిగా కోరారు.

కాంగ్రెసు ప్రసంగాలపట్ల ప్రధాని ఆందోళన వ్యక్తము చేసినట్లు తెలుస్తున్నది. ప్రధాని పట్ల కాంగ్రెసుకు ఎంతో గౌరవము ఉందని ప్రధాని కలుగుపరచి రమ్మని తెచ్చి తర్వాత అన్నట్లు తెలుస్తోంది కాంగ్రెసు తప్పకుండా ఆమె నలభైమంది పాటిస్తానని కాంగ్రెసు ప్రతినిధివర్గము ప్రధానికి తెలిపారు.

దురాక్రమణ దాయలను కలిపేట్టే పరికరం

లండన్, జూన్ 8

భవనాలలోకి అనుమతిలేకుండా అక్రమంగా ప్రవేశించేవారిని కనిపెట్టేపరికరాన్ని బ్రిటన్‌లో ఒక సంస్థ తయారు చేసినది. యెవరయినా భవనములోకి అక్రమంగా ప్రవేశించినప్పుడు భవన నిర్మాణములో కంపనాలు పుడుతవి. అయితే గాలి, వాన వంటి వాటివల్ల మాత్రం అట్టి కంపనాలు పుట్టవు కొయ్యపెట్టెలో ఉండే యీ పరికరాన్ని ఒక లోటు నుంచి రొంచోటుకు సులభముగా తీసుకు వెళ్ళవచ్చు. కొన్ని నిమిషాలలో ఒక భవనములో దీనిని అమర్చవచ్చు అక్రమప్రవేశం జరగగానే హెచ్చరిక చేస్తుంది ఈ పరికరం 12 వోల్టు బ్యాటరీతో పనిచేయుచున్నదు ఒక వస్తువు భవనములోకి అక్రమంగా ప్రవేశించినా అలారం మోగుతుంది

బియ్యం మిల్లులోని వరిధాన్యం దోపిడి ప్రయత్నం

ఒకని మృతి, పలువురికి గాయాలు

హైదరాబాద్, జూన్ 8

సింగోలు కాలాలా పూర్వపురంలో సోమవారము అర్ధరాత్రి నివాసము ఏర్పరచుకున్న వారికి మరియు శ్రీరామా రైస్ మిల్లు యజమానులు కార్మికులతో ఘర్షణ జరిగింది, ఈ ఘర్షణలో ఒకరు చనిపోగా మరి నలుగురు గాయపడ్డారు.

గజ్జల ప్రభాకరరావు అనువారు బాయకత్వములో అనుగుణ బియ్యం మిల్లు అవరణలో కర్రలతో ప్రవేశించి వరిధాన్యాన్ని దొంగిలించుకొని పోవ ప్రయత్నించారు. వీరు వచ్చి ఇప్పుడు తిమిరాలి వెళ్ళుచుండగా కాపలా ఉన్న గూర్కా చూచి కొందరు వచ్చి వారము మిల్లు యజమాని అందుపులు ఇద్దరిని పిలుచుకొనివచ్చి ఈ అపహరణను విరోధించ ప్రయత్నించారు వీరంతా కర్రలను తీసుకొని దొంగలను తరుముతూకి వెళ్లారు. దీంతో దొంగలు వరిధాన్యము ఇప్పుడిలో పారిపోవ ప్రయత్నించగా వీరు అడ్డగించి దాడి చేశారు. ఉభయవర్గాలు కర్రలతో కొట్టుకున్నారు ఈలోగా మిల్లు యజమాని అందుకొని పోరాటములో చేరాడు. అతని దొంగలు కర్రలతో కొట్టారు. దొంగలలో ఒకడు గజ్జల గంగయ్యకు తీవ్రముగా గాయాలు తాకి చనిపోయాడు.

తమ వర్గములోని వాడు చనిపోయాడన్న వార్త ఆ ప్రాంతములో నివాస మేర్పరచుకున్న అవర్గీయులకు తెలిసి వారంతా దాదాపు 600మంది కర్రలు, రాళ్ళతో మిల్లుపై దాడికి ఉపక్రమించారు ఈసమాచారముందగానే పోలీసు సిబ్బంది వచ్చి పరిస్థితుల అదుపు చేసింది.

టోకియో పౌరుడికి 34 అడుగుల ఎన్నికల విరాళం

మాజీ రాయబారిచే ప్రధాని ఇందిరకు చెక్కు బహూకరణ

న్యూఢిల్లీ, జూన్ 8

అంతర్జాతీయం గా గలవారి మంది విముక్తి ఉద్యమానికి చెందిన జపాన్ మండలి అధ్యక్షుడు డా॥ షిరో మినాకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ 8 అడుగుల 8481408 ఎన్నికలకుగాను ఒక చెక్కును అందజేశారు. డా॥ వాసు భారతదేశంలో మాజీ జపాన్ రాయబారి

టోకియో నగరంలోని టియాటో వార్డు ప్రజల సర్వీయ నెహూతమకు పంపిన "ఇందిర" అను గున్నమనుగు నామకరణాన్ను తమ కృతజ్ఞతలిచ్చి ఈ విరాళ రూపంలో తెలియజేశారు.

+

బియ్యం దొంగరవాణా నిరోధక సిబ్బందిపైదాడి

హైదరాబాదు, జూన్ 8

జహీరాబాద్ తాలూకా హద్నూర్ గ్రామంలో బియ్యం దొంగ రవాణా నిరోధక సిబ్బందిపై దాడి జరిగినట్లు తెలిసింది. ఈ సంఘటనలో ఇద్దరు సిబ్బంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

మిజో జిల్లాలో, మిజో, పాకిస్తానీ దుండగుల అగడాలు

షిల్లాంగ్, జూన్ 8

సరిహద్దు ప్రాంతంలో, చెమ్మగి సమీపం లో ఉన్నాక తాండవాలు గ్రామాన్ని మిజో నేషనల్ ఫ్రంటుకు చెందినవారు మే 31 వ తేదీన తగులబెట్టారు. సమీపాలలోనున్న ఇట్టి తతిమ్మవారు దుండగులు సాయుధులై, గ్రామం మీద దాడిచేసి, దానిని తగులబెట్టారు, వీరి హింసాకాండకు తట్టుకోలేక ప్రజలు పారిపోయారు.

కొందరు పాకిస్తానీ దుండగులు అక్రమంగా మన భూభాగంలో ప్రవేశించి, సైనికులతో దోపిడీలు చేశారు. ఈసంఘటనకూడా మే31 వ తేదీన జరిగింది.

ప్రాంతీయ స్వపరిపాలనకు తగ్గుపాకిస్తాన్ ఆందోళన

ఢాకాలో కార్మికులు, విద్యార్థుల ప్రదర్శనలు; పోలీసు కాల్పులలో పదిమంది మృతి

ఢాకా, జూన్ 8

ఢాకాలోనూ, దాని సమీపంలో ఉన్న పారిశ్రామిక కేంద్రం నారాయణ్‌గంజ్‌లోనూ కార్మికులు ప్రదర్శనలపై పాకిస్తానీ పోలీసులు కాల్పులు జరిపారు. తత్ఫలితంగా పదిమంది మరణించారు.

ప్రదర్శకులు రెండు రెళ్ళనుపట్టాలు కప్పించారు.

తేజ్‌గాంలో ప్రదర్శనలు జరిపిన కార్మికులు, పోలీసులను ఇనుప చువ్వలతోనూ, కర్రలతోనూ ఎదుర్కొన్నారు.

తూర్పు బెంగాలుకు ప్రాంతీయ స్వపరిపాలనాధికారాన్ని కాజీ రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని కార్మికులు నినాదాలిచ్చారు,

ఈ సంఘర్షణలో 25 మందికి పైగా గాయపడినట్లు పోలీసులు జరిపారు ఈ పార్టీయే ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నది.

నారాయణగంజ్‌లోని పోలీసు స్టేషనుమీద ప్రదర్శకులు దాడిచేయగా, పోలీసులు కాల్పులు జరిపారు, ఇందులో అనుగుడు చనిపోయారు

ప్రాంతీయ స్వపరిపాలనాధికారికి అనుగుణమైన ఉద్యమంలో పాల్గొంటున్న విద్యార్థులు రోడ్డుమీద ఉన్న పోలీసుమీద కార్లమీద రాళ్లదాడి చేశారు రెండు ప్రభుత్వ వాహనాలను తగులబెట్టారు

దుకాణాలను మూసారు టాక్సీలు కూడా రోడ్డుమీద తిరగటంలేదు. ప్రభుత్వోద్యోగులు కార్యాలయాలకు వెళ్ళటం కూడా కష్టంగా వుంది.

విద్యార్థులు సమ్మెచేసి విశ్వవిద్యాలయ ఆవరణలో చేరి నినాదాలు ఇచ్చారు.

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి, కార్మికులు ప్రదర్శనలు చేశారు

కేంద్ర విద్యా ఉపమంత్రి కత్తదర్శన్

హైదరాబాద్, జూన్ 8

కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి కత్తదర్శన్ ఈనెల 12వ తేదీన రెండు రోజుల పర్యటనపై యిక్కడికి వస్తున్నారు వీరు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి విద్యామంత్రి జంగారెడ్డి సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. జి. రాజుతో సంప్రదించుతారు. పాలార్‌జంగ్ మ్యూజియంను హిందీ ప్రచార సభను చూస్తారు మద్రాసుకు 18వ తేదీన పోతారు. జూన్ 20వ తేదీన తిరుపతి వెళ్లుతారు.

భారత టూరిజం కార్పొరేషను

న్యూఢిల్లీ జూన్ 8

5 కోట్ల రూపాయల పెట్టుబడితో స్థాపించబడిన భారత టూరిజం కార్పొరేషన్ వచ్చే ఆగస్టునుండి పనిచేస్తుంది.

పోలీసు కాల్పులు

న్యూఢిల్లీ, జూన్ 8

ఢిల్లీలో ఆదివారం జరిగిన పోలీసు కాల్పులలో ఇద్దరు మరణించారు. ఈ సంఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

భూమిసత్రవ్యవతు దగా నిధి అభ్యర్థి

హైదరాబాద్, జూన్ 8

వరంగల్ జిల్లా దీక్షకుంట గ్రామంలో కొందరు కార్మికులు భూమిని సత్రవ్యతు దగా అరుబంగారుతీగెలు 12 బంగారు ముక్కలు ఏడు బంగారు తుగలు దివగాలు గలవిధి దొరికింది. ఈ నిధిని సత్రవ్యతం వరంగల్ కలెక్టరేట్‌లోఉంచారు. దీనిపై ఎవరికైనా ఎట్టి హక్కు ఉన్నచో వాళ్లు నెలలోగా వరంగల్ కలెక్టరేటు తెలుపుతూ వుండాలి.

పెడ్యూల్డు కులాలు, పెడ్యూల్డు జాతులకు చెందిన విద్యార్థులకు

విదేశాలలో విద్య నభ్యసించడానికి స్కాలర్‌షిప్పులు యివ్వడానికి ఉద్దేశించిన భారతప్రభుత్వ పథకం క్రింద వీరివీరి ఎన్నికలేశారు. ఇందుకు సంబంధించిన యితర లాంఛనాలు, విదేశాలలో వీరిని చేర్చుటకు ఏర్పాటు పూర్తిమైన తరువాత వీరిని విదేశాలకు పంపుతారు.

ఇలా ఎన్నిక అయిన వారిలో శ్రీ కృష్ణన్ (సివిల్ ఇంజనీరింగ్) శ్రీ పి. జయ్యాదం (మెకానికల్ ఇంజనీరింగ్) శ్రీ పి. వెంకటరావు (మెటలర్జీ మ్యూనిషన్స్) కూడా ఉన్నారు.

దేశంలో పరిశ్రమలు క్రమశిక్షణ చూపాలి

పూర్తిగా శక్తి వినియోగించి ఉత్పత్తి పెంచకుంటే దేవ్యోల్బణాన్ని అరికట్టడం అసాధ్యమని మంత్రి శ్రీ సంజీవయ్య హెచ్చరిక

కలకత్తా, జూన్ 8

దైనందినావసర వస్తువుల్ని తయారుచేసే పరిశ్రమలు కేత్రలు రూపాయి విలువ తగ్గింపు దృష్ట్యా ధరలను పెరుగకుండా నిరోధించేందుకు క్రమశిక్షణతోనూ క్రమముగా వ్యవహరించాలని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు కోరారు

నేడు శ్రీ సంజీవయ్య కలకత్తాలోని పారిశ్రామికవేత్తలను సమావేశపరిచి రూపాయి విలువ తగ్గింపు పరిణామాలను గురించి ధరలు పెరుగకుండా అరికట్టవలసిన కృషిని గురించి మాట్లాడారు

మనదేశంలోనివరిశ్రమలు పూర్తిగా శక్తి యుక్తులన్నీ వినియోగించకపోవడం అనునది మైనంత మేరకు ముడిపదార్థాలు, విడిభాగాలు, యంత్రభాగాలు సరఫరా అవుతాయనికూడా శ్రీ సంజీవయ్య హామీ ఇచ్చారు. ఈ రకంగా దేశపరిశ్రమలు పూర్తిశక్తితో ఉత్పత్తి సాగించకుండే కర్మాగారాలు పెరిగినట్లయితే అప్రధానాన్ని కట్టుతో డం కష్టమౌతుందని ముందుగానే జాగ్రత్త పడి అధికోత్పత్తి చేయకుంటే తర్వాత తప్పనిసరిగా దేవ్యోల్బణ పరిస్థితి ఏర్పడే ప్రమాదం అసాధ్యమని శ్రీ సంజీవయ్య హెచ్చరించారు.

రూపాయి విలువ తగ్గింపుపై కేంద్ర మంత్రుల రేడియో ప్రసంగాలు

న్యూఢిల్లీ, జూన్ 8

రూపాయి విలువ తగ్గింపు వ్యవహారముగురించి ప్రజలకు ప్రభుత్వ కర్తవ్యాన్ని అవగాహనపరిచేందుకు కేంద్ర మంత్రులు పలువురు ఈ రాత్రి మంత్రి ఆకాశవాణి ద్వారా ప్రసంగాలు చేస్తారు

ఈరాత్రి రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ప్రసంగించారు రేపు రాత్రి రైల్వేలమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ మాట్లాడుతారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 10వ తేదీ రాత్రి ప్రసంగిస్తారు.

విద్యుచ్ఛక్తి సౌకర్యం

హైదరాబాదు, జూన్ 8

నిజామాబాదు జిల్లా, జహీరాబాద్ తాలూకా, రాజంపేట, లింగంపల్లి గ్రామాలలో పారిశ్రామిక వ్యవసాయ, గృహావసరాల నిమిత్తమున్నూ నీటిపారుదల నిమిత్తమున్నూ 1,66,640 అడుగులో విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని కలిగించే పథకానికి విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు అంగీకరించారు.

ప్రభాత్ ఇంక్

19వ సంయుక్త వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

దర్శకత్వం: సి. పుల్లయ్య సంగీతం: ఘంటసాల

నా. యస్. టి. రామారావు, పద్మశ్రీ బి. భాగయ్య, యస్. వి. రంగారావు, లక్ష్మి, శోభన్‌బాబు.

పైడర్ - హైదరాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

ప్రభాత్ - నిజామాబాద్

వెంకటలక్ష్మి - ఖమ్మం

-పూర్ణా పిక్చర్స్ వారి

వేడి చూడండి



నవరాత్రి

నిర్మాత: పి. సుబ్బారావు దర్శకత్వం: ఎమ్. ఎ. రహీమ్

వసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రామా - వరంగల్

-నవయుగ

వేడి చూడండి

సుజాతా చిత్ర వారి

విజయసింహం

విచిత్ర జానపద చిత్రం

దీపక్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

రేపటి నుండి

రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

తాంత్రమాన పరాభవ సం॥
జ్యేష్ఠ కృష్ణ షష్ఠి
రా 6.57 ధనిష్ఠ సా 6.33
రాత్ర 2.37 మొ॥ 4 21 వరకు
(శ్రీ విశ్వావసు వత్సరము : 19-3-1888)
9-6-1966 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

1966 జూన్ 9 గురువారం

"పెల్తు సెస్": మూలిగే వాడిపై తాటికాయ

—(o)—

దేశ వ్యాపితంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందే రోగుల నుండి "పెల్తు సెస్" (ఆరోగ్య సుంకం) వసూలు చేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. వైద్య సౌకర్యాలను సమకూర్చడానికి ఈ విధంగా వసూలు కాబడే డబ్బు సహాయకారి కాగలదని వారి అభిప్రాయం.

ఆసుపత్రులలోదేరి చికిత్స పొందే వారి నుండి రోజుకు 25 పైసలు, బైటి పుండి మందులు తీసుకొనే వారికి రోజుకు 5 నుండి 10 పైసలు ఇలా "సుంకం" వేస్తే ఆరోగ్యశాఖకు అదనముగా ఆదాయం రాగలదట. బయట పుండి మందులు తీసుకునే వారిసంఖ్య నగటున రోజుకు 240 మంది. వీరి నుండి రోజుకు కనీసం 5 పైసల చొప్పున వసూలు చేసినా ఈ ఆసుపత్రుల నుండి రోజుకు మొత్తం రూ. 1.8 లక్షలు సమకూరగలవని ప్రభుత్వ భావన.

ఈ అంచనాలు అంచెలు అంచెలుగా పెరిగిపోతున్నా అమలుపరచడంలో ఆచరణరీత్యా ఇంతవరకు సామాన్యునికి సమకూరిన ఫలితం శూన్యం. నిత్యావసర వస్తువులు సమయానికి తమ సంపాదనకు తగినట్టు లభించే అవకాశాలు రోజు రోజుకు సన్నగిల్లినా కనీసం ఆరోగ్యమైనా ప్రభుత్వం చూస్తుంది కదా అని ఆశలు పెంచుకున్న సగటు పౌరుడు ఇప్పుడు నిస్పృహ చెందక మానడు.

సామాన్య పౌరులపై ఈ ఆరోగ్య సుంకం "మూలిగే నక్కపై తాటికాయ" లాగా అదనముగా వ్యయభారాన్ని వేస్తుంది. ఉచిత వైద్య సౌకర్యము అనే దానికి సమాధానం అర్థం వుండదు.

మనం శ్రేయోరాజ్యాన్ని సోషలిస్టు సమాజ నిర్మాణంతో రూపొందిస్తున్నామని ప్రణాళికలు వేసుకుంటున్నాము. ఆ ప్రణాళికలు సగటు పౌరునికి కావలసిన అవసరాలను తీర్చినపుడు "శ్రేయోరాజ్యం" రూపొందుతుంది. కాని మన "శ్రేయోరాజ్యం" అత్యధిక భాగం కాగితాలపై మాత్రం మెరుస్తున్నది. ఆచరణలో మాత్రం సామాన్యుడికి అందుబాటులో లేకుండా దూరమవుతూ గగన కుసుమంగా మారిపోతుంది.

ఇప్పుడు దీనికి ప్రత్యక్ష నిదర్శనం ప్రజలపై "పెల్తు సెస్సు" విధించే ప్రతిపాదన. ఈ ప్రతిపాదన అమల్లోకివస్తే "సంక్షేమ రాజ్య" ఆశయం ఆరోగ్య సుంకంతో కూడుకున్న పెట్టుబడిదారి వ్యవస్థ అనిపించుకుంటుంది.

ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులపట్ల డాక్టర్లు — నర్సులు ఇంకా ఇతర సిబ్బంది చూపుతున్న నిర్లక్ష్యం సర్వవిదితం. ఆసుపత్రులలో కూడా బంధుప్రీతి, పక్షపాతం, సిఫారసులు మాత్రమే సక్రమమైన చికిత్సకు దోహదం చేస్తాయని సామాన్యులు తెలుసుకున్నారు. డాక్టర్లు ఆయా ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తూనే అక్కడికి వచ్చే రోగులను ఇంటికి రమ్మని చెప్పి, ఇంటి వద్ద ఫీజు వసూలు చేసుకొని మళ్ళీ ప్రజల ఆస్పత్రులలోనే ప్రజల డబ్బుతో చికిత్సచేస్తున్న దారుణ పరిస్థితులు కూడా అందరూ కళ్ళారా చూస్తున్నారు.

ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో సివిల్ సర్జన్‌ల ప్రయివేటు ప్రాక్టీసును నిషేధించడం ఒకందుకు హర్షణీయం. అలాగే అన్ని కేడర్ల డాక్టర్‌ల ప్రయివేటు ప్రాక్టీసును కూడా నిషేధించాలనే రాష్ట్ర వైద్య సమ్మేళనం చేసిన సూచనను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడము మంచిది.

ప్రజల ఆసుపత్రులలో ప్రజలకు అరుగుతున్న చికిత్స అసంతృప్తికరంగాను, నిరుత్సాహకరంగాను వుంది రోగులకు అవసరమైన మందులను, ఆహారాన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సక్రమంగా అందజేస్తున్నారనే నమ్మకం కూడా ప్రజల నుండి తొలిగిపోతున్నది. మందులను డాక్టర్లు ఇతరత్రా ఉపయోగిస్తున్నారని, రోగులకు ఇవ్వవలసిన ఆహారాన్ని నర్సులు ఇతర సిబ్బంది కాజేస్తున్నారనే ఆరోపణలో కూడా నిజంలేకపోలేదు.

ఇలాంటి అతినిర్దాక్షిణ్యమైన ఆసుపత్రుల పరిస్థితులలో సమ్మె వసూలు చేయడంవల్ల మార్పు రాగలదనే నమ్మకం లేదు. డాక్టర్‌లు, నర్సుల స్వభావంలో మానవ కారుణ్య భావం ప్రధానముగావుండాలి. కారిపృత్తిలో ధనాపేక్షకంటే ప్రజల ఆరోగ్యం ముఖ్యం కావాలి. ప్రభుత్వం ఆసుపత్రుల సిబ్బంది జీతాలను పెంచి ఇతర సదుపాయాలు కల్పించి ఆ స్వభావాన్ని పెంచవచ్చు. దానికి కావలసిన ధనం ఇతర శాఖలలోని ఖర్చును తగ్గించి ఆరోగ్యశాఖకు పెట్టవచ్చును. అంతేతప్ప మళ్ళీ ప్రజల నుండి ఈ ఆరోగ్యపన్ను ద్వారా సంవత్సరానికి మొత్తం కొన్ని కోట్ల రూపాయలు సంపాదించాలని ప్రయత్నించడం సామాన్యుని పొట్టకొట్టడమేఅవుతుంది.

ప్రజల ఆరోగ్యం ఎలాంటి వ్యవస్థలో నైనా అత్యంత ప్రధానమైన అంశం. ఈ అంశాన్ని అశ్రద్ధచేసి, ప్రజలపై అదనముగా భారాన్ని పెంచి పరిష్కరించడం సాధ్యం కాదు. అనవసరముగా ప్రజల నుండి ఈ సెస్సును వసూలు చేయడవల్ల ప్రయోజనం లేదు. కనీసం సామాన్యునికి ఉచిత వైద్య సౌకర్యము శ్రేయోరాజ్యంలో లభించగలదనే తృప్తిపారికి దక్కనీయడం అన్ని విధాలా మంచిది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఈ ప్రతిపాదనను విమించుకోవడములో విజ్ఞత వుండగలదు.

కళాశాల అధ్యాపకులకు వేసవిసైన్సు శిబిరాలు

దక్షిణ భారత ఇంటర్

జూన్ 8 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 8

దక్షిణభారత దేశములో కళాశాల అధ్యాపకుల వేసవి శిక్షణ శిబిరాలు జూన్ 8 నుంచి ప్రారంభము కానున్నాయి. గణిత, జీవ, పదార్థ విజ్ఞాన, రసాయన శాస్త్రాలలో మద్రాసు, అణ్ణామలై నగర్, హైదరాబాద్, కాలేరు, మైసూరు, ధార్వాడ తిరువనంతపురము నగరాలలో జరిగే శిక్షణ శిబిరాలలో 21 మంది అమెరికన్ విద్యావేత్తలు పాల్గొంటారు. దేశంమొత్తం మీద 34 పోట్లు ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తున్నారు.

భారత, అమెరికా ప్రభుత్వాలు కలిసి ఈ వేసవి శిబిరాలను నడుపుతున్నాయి. ఈయేడు ఇండియాలో ఈకార్యక్రమానికు అమెరికా 17 లక్షల డాలర్లూ, 64 లక్షల రూపాయలు గ్రాంటు ఇచ్చింది.

ఈ కార్యక్రమము కింద దేశం మొత్తముమీద జరిగే 106 శిక్షణ శిబిరాలలో 4200 మంది భారత అధ్యాపకులూ, 250 మంది అమెరికన్ ప్రొఫెసర్లూ పాల్గొంటారు.

అమెరికాలో నేషనల్ సైన్సు ఫౌండేషన్ వారు ప్రారంభించిన పద్ధతులో ఈశిబిరాలను ఇండియాలో నిర్వహిస్తున్నారు. ఈ ఫౌండేషను కాక, యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్, భారత ప్రభుత్వ విద్యాశాఖ, విద్యా పరిశోధన శిక్షణ సమితుల జాతీయ సంస్థ, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు. ఎస్ ఏ ఐ డి.) ఈ కార్యక్రమములో సహకరిస్తున్నాయి.

ఇవేకాక, అధ్యాపకులకు, సైన్సులో గణితంలో శిక్షణ శిబిరాలు నిర్వహించటంలో ఒహైయోస్టేట్ యూనివర్సిటీ సహకరిస్తున్నది. ఇండియాలోని అధ్యాపకుల శిక్షణ శిబిరాలలో విస్కాన్సిన్ యూనివర్సిటీ తోడ్పడుతున్నది.

1966లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన పాటి నుంచి ఇండియాలో మొత్తం 48 వేలమంది శిక్షణ శిబిరాలను నిర్వహించారు. 5600 మంది భారతీయ అధ్యాపకులు ఈశిబిరాలలో శిక్షణపొందారు.

దక్షిణవియత్నాం ఆందోళన:

ఉత్తరప్రాంత నగరాలలో బారికేడ్ల నిర్మాణం

ప్రభుత్వాన్ని బహిష్కరిస్తూ, దేశవ్యాపిత ఉద్యమాన్ని బౌద్ధనాయకులు నిలిపేసూచన

హ్యూ జూన్ 8

సైన్యం నగరాన్ని స్వాధీనం చేసుకుంటుందా, హ్యూనగరంలోని బౌద్ధులు సహాయ నిరాకరణకు పూనుకొన్నారు. దక్షిణదిశనుండి నగరానికివచ్చే ప్రధాన రహదారిమీద పరిమైళ్ళమేర పూజా వేదికలను నిర్మించి, బౌద్ధరక్షకులను ఎగురవేశారు.

ఈఉద్యమంవల్ల నగర జీవితం స్తంభించింది. దుకాణాలలో అధిక భాగం మూసివున్నాయి. రోడ్లమీద మోటారు రవాణా ఆగిపోయింది.

బౌద్ధసన్యాసులు, వారి అనుయాయులు నగరమధ్యంలోని పూజావేదిక వద్ద గుమికూడి పూజలుచేశారు. నగర పొలిమేరలకు చుట్టూ గుమికూడారు.

నగరాన్ని ఆక్రమించనున్న 1,05,000 సైగాన్ ప్రభుత్వసైనికులు ఇంతవరకూ ఎట్టిచర్య తీసుకోనలేదు.

లోగడ సైగాన్ సైనికులు స్వాధీనం చేసుకొన్న దానాంగ్‌లో బౌద్ధులు నిరసనతెలిపే చర్యలకు దిగారు.

బౌద్ధులు అధికంగాఉన్న దేశఉత్తర భాగంలోని పట్టణాలలో బౌద్ధులు ఇదేవిధంగా వీధులలో పూజావేదికలను నిర్మించి ప్రార్థనలు జరుపుతున్నారు.

మొన్నమధ్యాహ్నంనుండి ప్రభుత్వ వ్యతిరేక రహస్య రేడియో విజ్ఞప్తులు ప్రసారం చేస్తున్నది.

రాత్రి ప్రభుత్వ వ్యతిరేక యువ ప్రదర్శనకారులు, పూజారులే దీపాలు తీయకుండా ప్రభుత్వ సైనికులనుఅడ్డగించారు.

ప్రభుత్వాధినేత తియూ, ప్రధాని కాన్‌లు రాజీనామా ఇవ్వకపోయినట్లయితే, దేశవ్యాపితంగా ప్రభుత్వ ఉపసంహరణోద్యమాన్ని నడుపుతామని బౌద్ధ వాయకులు విజ్ఞప్తి చేస్తారని శాంతి అడుగుతున్నది.

హ్యూనగరరహదారిమీద బౌద్ధులు నిర్మించిన అవరోధాలను తొలగించమని ప్రభుత్వము సైన్యాధికారులు ఆదేశాలు పంపింది. సైన్యాధికారులుపూనుకోగా యువకులు అడ్డగించారు. రెండు గంటల తర్వాత సైన్యాధికారులు ప్రయత్నాన్ని విరమించారు.

దానాంగ్, క్వీనాన్‌లలో కూడా బౌద్ధులు రహదార్లకు అడ్డంకులు ఏర్పరచినందున, అమెరికా సైనికసరకుల రవాణాకు ప్రతిబంధకలేర్పడింది. అందుచేత ఈరెండు రేవు పట్టణాలలో సరుకుల రవాణాను పూర్తిగా ఆపివేశారు.

జూన్ 8 నుంచి ప్రారంభము కానున్నాయి. గణిత, జీవ, పదార్థ విజ్ఞాన, రసాయన శాస్త్రాలలో మద్రాసు, అణ్ణామలై నగర్, హైదరాబాద్, కాలేరు, మైసూరు, ధార్వాడ తిరువనంతపురము నగరాలలో జరిగే శిక్షణ శిబిరాలలో 21 మంది అమెరికన్ విద్యావేత్తలు పాల్గొంటారు. దేశంమొత్తం మీద 34 పోట్లు ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తున్నారు.

భారత, అమెరికా ప్రభుత్వాలు కలిసి ఈ వేసవి శిబిరాలను నడుపుతున్నాయి. ఈయేడు ఇండియాలో ఈకార్యక్రమానికు అమెరికా 17 లక్షల డాలర్లూ, 64 లక్షల రూపాయలు గ్రాంటు ఇచ్చింది.

ఈ కార్యక్రమము కింద దేశం మొత్తముమీద జరిగే 106 శిక్షణ శిబిరాలలో 4200 మంది భారత అధ్యాపకులూ, 250 మంది అమెరికన్ ప్రొఫెసర్లూ పాల్గొంటారు.

అమెరికాలో నేషనల్ సైన్సు ఫౌండేషన్ వారు ప్రారంభించిన పద్ధతులో ఈశిబిరాలను ఇండియాలో నిర్వహిస్తున్నారు. ఈ ఫౌండేషను కాక, యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్, భారత ప్రభుత్వ విద్యాశాఖ, విద్యా పరిశోధన శిక్షణ సమితుల జాతీయ సంస్థ, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు. ఎస్ ఏ ఐ డి.) ఈ కార్యక్రమములో సహకరిస్తున్నాయి.

ఇవేకాక, అధ్యాపకులకు, సైన్సులో గణితంలో శిక్షణ శిబిరాలు నిర్వహించటంలో ఒహైయోస్టేట్ యూనివర్సిటీ సహకరిస్తున్నది. ఇండియాలోని అధ్యాపకుల శిక్షణ శిబిరాలలో విస్కాన్సిన్ యూనివర్సిటీ తోడ్పడుతున్నది.

1966లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన పాటి నుంచి ఇండియాలో మొత్తం 48 వేలమంది శిక్షణ శిబిరాలను నిర్వహించారు. 5600 మంది భారతీయ అధ్యాపకులు ఈశిబిరాలలో శిక్షణపొందారు.

ఇండియాలోని బ్రిటిష్ కౌన్సిల్ గ్రంథాలయాలలో 50,000 మంది సభ్యులు

బొంబాయి, జూన్ 8

ఇండియాలోని బ్రిటిష్ కౌన్సిల్ గ్రంథాలయాలలో 50,000 సభ్యులు మే 27న బొంబాయిలోసమ్మేళనము జరిగినది. సభ్యత్వ లాంఛనాలను పూర్తిచేసే బిమిత్తం కుమారి రాములా నాగల్ గ్రంథాలయాధికారిగానే ఇండియాలో బ్రిటిష్ కౌన్సిల్ ప్రధాన గ్రంథాలయాధికారి శ్రీ కె. పి. పెర్గూసన్ కొన్ని పుస్తకాలను బహుమతిగా పంపుతు ఇచ్చారు. ఇండియాలోని బ్రిటిష్ కౌన్సిల్ గ్రంథాలయాలన్నింటిలోనూ మాధ్యమిక పాఠశాలలో ప్రవేశపెట్టిన పాఠ్యపుస్తకాలలో బొంబాయి గ్రంథాలయములో యీ 50,000వ సభ్యురాలు ప్రమోదు కావడము గమనించవలసిన సంగతి 1965లో యీ గ్రంథాలయములోని 51,040 పుస్తకాలను 8,56,784 మంది ఉపయోగించుకున్నారు ఇండియాలో బ్రిటిష్ కౌన్సిల్ గ్రంథాలయాలు 17 సంవత్సరాల కిందట ప్రారంభమైనవి. న్యూఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, లక్నో, పూనా, భోపాల్, పాట్నా, రాంచీ, బెంగుళూరు, తిరువనంతపురములలో బ్రిటిష్ కౌన్సిల్ గ్రంథాలయాలున్నవి.

సోవియట్ యూనియన్‌లో బౌద్ధారామాలు

బౌద్ధమతంతోనూ, సోవియట్ యూనియన్‌లోని బౌద్ధులతోనూ వారికు మొట్టమొదటిపరిచయం 959 చివరలోకలిగింది సోవియట్ దేశంలోని బౌద్ధుల ఆహ్వానంపై నేపాలు దేశపు బౌద్ధులుమాదేశానికి వచ్చినప్పుడు వారితోపాటునేను కూడా తూర్పు సైబీరియాలోని బురియత్ ఆటానమస్ రిపబ్లిక్‌కు విలేకరిగా వెళ్లడం తటస్థించింది.

టిబెట్ దేశానికిచెందినతీర్థయాత్రికులు బౌద్ధమతాన్ని బురియత్ రిపబ్లిక్‌కు తీసుకువచ్చారు. నేపాలులోగాని, సింహళంలోగాని వున్నన్ని బౌద్ధదేవాలయాలు ఆ రిపబ్లిక్‌లో లేనిమాట నిజమే. దానికి కారణం బౌద్ధమతం ఇటీవల వేలంపే 200.240 సంవత్సరాల క్రితమే బురియత్ రిపబ్లిక్‌కు వచ్చుట, అంతేగాక, బౌద్ధమతస్తులైనజాతులు వేలు ఎక్కువగా దేశదిమ్మరులుగా వుండేవారు.

"మంజూర్, తంజూర్"

జగద్విఖ్యాతమైన బౌద్ధదేవాలయాలు ఇవోల్గా, ఆగిన్‌స్కులలో వున్నాయి. స్థానిక ప్రజలు వాటిని "దత్సాన్లు" అనిపిలుస్తారు.

ఇవోల్గా బౌద్ధారామం, బురియత్ రిపబ్లిక్ రాజధాని నగరమైన ఉలాన్ ఉదెక్ దగ్గరలోనే వుంది. సోవియట్ దేశంలోని బౌద్ధులందరికీ అది కేంద్రం సోవియట్ బౌద్ధుల పీఠాధిపతి అయిన జంబాల్ దోర్జి గొంబోయేవ్ అక్కడే వుంటారు.

ఇవోల్గా బౌద్ధారామంలో 30 గృహాలున్నాయి. వాటి మధ్య రెండు బౌద్ధదేవాలయాలున్నాయి. ఆ గృహాలలో లామాలునివసిస్తారు. సోవియట్ దేశకేంద్ర బౌద్ధసంఘ కార్యాలయం, గ్రంథాలయం, తీర్థయాత్రికులకోసం రెండంతస్తుల భవనం, మొదలైనవన్నీ అక్కడ వున్నాయి.

ప్రస్తుతం ఆ బౌద్ధారామంలో 30 మంది బౌద్ధ భిక్షువులు నివసిస్తున్నారు ఇతరదేశాలలోని బౌద్ధ భిక్షువులాగనే వారుకూడ బౌద్ధమత సూత్రాలు నన్నిటినీపూర్తిగా పాటిస్తారు. ఒక్కొక్కప్పుడు వారు తమ ఆరామాన్ని విడిచిఇతర బౌద్ధులను కలుసుకోడానికి వెడుతూవుంటారు. కాని ఎక్కువకాలం గ్రంథపఠనలోనూ, ప్రార్థనలలోనూ గడుపుతారు.

"ఘనమైన గ్రంథాలయం"

ఇవోల్గా బౌద్ధారామంలో ఒక గొప్ప గ్రంథాలయంవుంది. బౌద్ధమతాన్ని గురించి పరిశోధనలు జరిపే బురియత్ పండితులు ఆ గ్రంథాలయాన్నికూడా ఉపయోగించుకుంటారు. టిబెట్, మంగోలియా, భారతదేశం, సింహళం, చైనా దేశాలనుండి సేకరించబడిన చాలా అరుదైన మత గ్రంథాలు ఆ గ్రంథాలయంలో వున్నాయి. వాటిలో పేర్కొనదగినవి 18 సంపుటాలుగావున్న టిబెట్ "గంజూర్", 225 సంపుటాలుగా వున్న "దంజూర్" అనే గ్రంథాలు "గంజూర్ అనే గ్రంథం 9 రంగులలో వ్రాయబడింది. 'దంజూర్' అనే గ్రంథం వైద్యానికి వ్యాఖ్యానం, ఆవేగాక, 5 వ దలైలామా రచనలు 21 సంపుటాలు, ప్రఖ్యాతభారతీయ చరిత్రకారులు, తత్వశాస్త్రవేత్త అయిన తారానాథ్ రచనలు 17 సంపుటాలు, టిబెట్, మంగోలియా, బురియతియాలలోని బౌద్ధారామాలలో తత్వశాస్త్రబోధన ప్రవేశపెట్టిన గుస్‌రాన్ జమ్యాన్ షద్బా రచనలు 15 సంటాలు కూడా ఆ గంధాలయంలో వున్నాయి.

ఆగిన్‌స్కు బౌద్ధ దేవాలయం 81లో నిర్మించబడింది. ఆగిన్‌స్క్ పచ్చికబయళ్లలోరష్యన్ ఫెడరేషన్‌లోని చితామండలంలో నివసించే బురియత్‌కొండజాతుల వారిచ్చిన చందాలతో ఆ దేవాలయం నిర్మించబడింది. రష్యన్ శిల్పులే దానిని నిర్మించారు. అది రెండతస్థుల ఆలయం. టిబెటియన్ ఫక్కీలో నిర్మించబడింది. ప్రతిది. అందులో పూజలు జరుగుతాయి. అది బుద్ధుని జీవిత చిత్రాలతోనూ మైత్రేయ, మంజుశ్రీ మొదలైన వారి చిత్రాలతోనూ అలంకరించబడి వుంటుంది.

పుస్తక ప్రచురణ కేంద్రం

ఆగిన్‌స్క్ బౌద్ధారామం చాలా కాలంగా, బౌద్ధమత గ్రంథ ప్రచురణకు పేరు గాంచింది. టిబెట్, మంగోలియా, భారత దేశం మొదలైనచోట్లనుండి సేకరించిన పారస్వత్యాన్ని బురియత్ భాషలోకి అనువదించిదారుణ చిత్రణపద్ధతిలో ముద్రించేవారు బురియత్ తత్వశాస్త్రజ్ఞులు రచించిన గ్రంథాలను ముద్రించేవారు. వాని పుస్తక ప్రచురణా పద్ధతులు బాగా అభివృద్ధి చెందడంతో ఇప్పుడా దారుచిత్రణ పద్ధతి తన ప్రాధాన్యతను కోల్పోయింది.

ఈఆరామపు గ్రంథాలయంలో "గంజూర్" "దంజూర్" అనే గ్రంథాలేగాకవాసుబంధు, ధర్మకీర్తి, త్సంగోఖపా మొదలైన బౌద్ధ పండితుల గ్రంథాలు కూడా అనేకం వున్నాయి. బౌద్ధమతంపై సోవియట్ యూనియన్‌లోనూ, భారత దేశంలోనూ, సింహళం, నేపాల్ మొదలైన దేశాలలోనూ ప్రచురింపబడిన గ్రంథాలన్నీ ఆ గ్రంథాలయంలో వున్నాయి.

ఆగిన్‌స్క్ దస్తాన్ వ్యవహారాలన్నిటినీ ఒక బౌద్ధసంఘం నడుపుతుంది ఆసంఘ సభ్యులు, అధ్యక్షులు అక్కడి బౌద్ధ మతస్థులు. లామాల సర్వసత్యం సమావేశంచే ఎన్నుకొనబడతారు. ప్రస్తుతం ఆ సంఘానికి బందిరో-హాంబో. లామా గొల్సాన్ జంబాల్ గొంచికోవ్ అధ్యక్షులుగా వున్నారు. సోవియట్ దేశ బౌద్ధ సంఘానికి ఆయన ఉపాధ్యక్షులు కూడ.

భారతీయ సందర్శన

బౌద్ధారామపు మాజీ పీఠాధిపతి జంబాల్ గొంబోయేవ్, ఆగ్నేయ ఆసియాలో జరిగిన బౌద్ధ సభలకు సోవియట్ బౌద్ధుల ప్రతినిధిగా చాలాసార్లు హాజరయ్యారు. ఆ సందర్భంలో భారతదేశానికి వచ్చినప్పుడు ఆయన, బుద్ధగయను సందర్శించారు. అప్పుడు బోధి వృక్షపు విత్తులు ఆయనకు బహూకరించబడ్డాయి. ఆ యన వాటిని తీసుకువెళ్లి తమ ఆగిన్‌స్కన్ ఆరామంలో నాటారు. ఇప్పుడవి మొక్కలై పెరుగుతున్నాయి.

బురియత్ రిపబ్లిక్‌లోనున్న మరొక బౌద్ధ కేంద్రం గుసినూత్ యూర్‌స్క్ బౌద్ధారామం. ఇప్పుడవి పునరుద్ధరింపబడుతోంది.

లెనిన్‌గ్రాడ్‌లో

మనకి ఆసక్తిని కలించే మరొక విషయం లెనిన్‌గ్రాడ్‌లోనున్న బౌద్ధదేవాలయం, 19 శతాబ్దపు తొలిరోజులలో అది నిర్మించబడింది. టిబెటియన్ ఫక్కీలోనే నిర్మించబడిన ఆ దేవాలయం ఇప్పటికీ మనలను ఆకర్షిస్తుంది. ప్రఖ్యాత రష్యన్ వర్ణచిత్రకారులు, బౌద్ధమత పరిశోధకులు అయిన నికొలాయ్‌రోరిచ్ (యూరోరిచ్ తండ్రి) ఆ దేవాలయాన్ని తమ వర్ణచిత్రాలతో అలంకరించారు. రష్యన్ ప్రాచ్య విజ్ఞాన పండితులైన ఎరడమీషియన్ ఎన్. పదెర్ఖాన్‌స్కీ, ఎస్. ఓల్డెన్‌బర్గ్, విరర్లోవ్‌లు ఆ దేవాలయ నిర్మాణంలో పనిచేసినవిచ్చి తీర్చిదిద్దారు ప్రఖ్యాత బౌద్ధలామా అయిన అగ్వన్ దోర్జియేవ్ ప్రతిపాదనపై ఆ దేవాలయం నిర్మించబడింది.

లెనిన్‌గ్రాడ్‌లో ఈ బౌద్ధ దేవాలయంలో బౌద్ధ సంస్కృతికి కళలనూ గురించితెలిపే ఒకమ్యూజియంను, గ్రంథాలయాన్ని నెలకొల్పడానికి సోవియట్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడవి ఏర్పాటు చేయబడుతున్నాయి. లెనిన్‌గ్రాడ్‌లోని ప్రాచ్య పరిశోధకశాఖలోని బౌద్ధమత, గందాలవ్రాత ప్రతులన్నీ ఈ కొత్తగా నిర్మించబడే ప్రదర్శనశాలలో భద్రపరుపబడతాయి.

ఎన్. యెర్మోష్కిన్

(నోవోస్తి వార్తా సంస్థ విలేకరి)

నీటికొరతకై

డొమెస్టిక్ మోటార్ పంపుసెట్లు వేసి మీ నీటి కొరత సమస్యను పరిష్కరించుకోండి:

సంప్రదించండి:

బేజా ఎలక్ట్రికల్స్

అమీర్‌పేట్, హైదరాబాద్

ఫోన్: 37888

దివాన్ దేవిడివద్ద 12-6-66 ఆదివారం ఉదయం 10-0 గంటలకు

వేలం

1. పాడిభాషాయొక్క పెద్ద మొత్తంలోగల రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు.
